మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## డిఐజిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీలాల్ శంకర్ చౌహాన్



**గద్వాల టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :** జోగులాంబ జోన్ డిఐజిగా బాధ్యతలు స్వీకరించిన లాల్‌శంకర్ చౌహాన్‌ను జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్, డీఎస్పీ ఎన్.సి.హెచ్ రంగస్వామిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి:ఎమ్మెల్సీ కసిరెడ్డి

**వెల్దండ, జనవరి 06, ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పి స్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం శేఖర్‌కు రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, కేవీఆర్ యువసేన నాయకులు కేశమల్ల కృష్ణ, బక్యనాయక్, దేవయ్య, భీష్మాచారితో పాటు తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటాయించాలి..

**వనపర్తి టౌన్,జనవరి 06 ప్రభాతవార్త:** రేషల్ డీలర్లకు కమ్యూనిటీ హాల్ కొరకు 500 గజాల స్థలం కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కోరడం జరిగింది. అదే విధంగా మాయొక్క రేషన్ డీలర్ల సమస్యలు తెలంగాన రాష్ట్రంలో అతి తక్కువ కమీషన్ ఉన్నది దేశంలో 29 రా



ష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం మాత్రమే తక్కువ ఉందన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఒకటే ఉందని దాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ రేషన్‌డీలర్లు గౌరవంగా బ్రతకాలంటే కనీస వేతనం ఇవ్వాలని సమాజంలో గౌరవంగా బ్రతకాలని వారికి వేతనం ప్రకటిస్తానని చెప్పి గత కొన్ని సందర్భాల్లో కొన్ని సభలలో చెప్పారని అన్నారు. ప్రస్తుతం ఇంతవరకు మా యొక్క గౌరవ వేతనం కానీ కమీషన్ కానీ పెరగలేదు 2003 సంవత్సరంలో మన యొక్క గౌరవం మంత్రి ద్వారా మాకు రేషన్ డీలర్ల సమస్యలకు వేతనం కానీ పెరగలేదని 2023 సంవత్సరంలో యొక్క మంత్రి ద్వారా మాకు రేషన్ డీలర్ల సమస్యలకు వేతనం ఇప్పించే దిశగా తీసుకు పోవాలని వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మంత్రికి వినతిపత్రం ఇవ్వ దం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్తకోట మండల నరేష్, పెద్దమందడి మండల లక్ష్మణ్, వనపర్తి రేషన్ డీలర్లకు బుచ్చిరెడ్డి, నాగ రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందిస్తాం..

**ఆత్మకూరు లో బస్తీ దవఖానాను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే..**

**నాగల్‌కడుమూరులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**అమరచింత,జనవరి 06 ప్రభాతవార్త:** సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్తీ దవఖానాను



కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అమరచింత మండలం నాగల్‌కడుమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బస్టాండ్ సెంటర్, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభ్బిఇ రూ.20లక్షలతో గ్రామంలో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పనులను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. బస్తీదవఖానాను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు, కులమతాలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వివిధ జనాకర్షక పథకాలతో ప్రతి ఒక్కరి జీవనానికి భరోసాను కల్పించే పాలనతో కేసీఆర్ పాలన సాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీ, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని త్వరగా పూర్తి చేయాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 06, ప్రభాతవార్త:** సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కొల్లాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని పరిశీలించారు. జనవరి 15వ తేదీ లోపు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు సూచించారని, గడువు లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కార్యాలయ ఆవరణలో నాటుతున్న మొక్కలు, గార్డెనింగ్ పనులను పరిశీలించారు. పొడవైన మొక్కలు నాటి ప్రాంగణమంతా అత్యంత సుందరంగా కనిపించే విధంగా చూడాలని, ఉదాసినతకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌ఆండ్‌బీ ఈఈ భాస్కర్, డీ.ఈ రమాదేవి, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.



కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

# ఇండ్ల నిర్మాణంలో.. వేగం పెంచాలి..

**ఇండ్లు పూర్తయిన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి**

**ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌తో కలిసి సమీక్ష**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి 06, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని, ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన ప్రాంతాల్లో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై కలెక్టర్ వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈమేరకు డబుల్ ఇండ్లు పూర్తయిన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానాకి టెండర్లు పిలిపించాలని పేర్కొన్నారు. అదేవిధంగా భూత్పూర్ మున్సిపాలిటీ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. కోయిల్‌సాగర్ మెయిన్ కెనాల్ ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన పనులకు సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని, ఇప్పటికే కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హాజరైన వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో**

# తుది ఓటరు జాబితా ప్రచురించాలి..

**ఈనెల 11లోగా తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల స్థలాలు అప్పగించాలి:జిల్లా కలెక్టర్ వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 06 ప్రభాతవార్త :** తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతివనాలు, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ తహసిల్దార్‌లు, డిప్యూటి తహసిల్దార్‌లు, ఆర్‌ఐలు, విభాగాల అధిపతులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 11లోపు అన్ని మండలాలలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ఎట్టి పరిస్థితుల్లో స్థలాలను అప్పగించాలని జిల్లా కలెక్టర్ తహసిల్దార్‌లను ఆదేశించారు. టికెపిలకు ఎక్కడైనా అటవి భూములను గుర్తించిన చోట తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు వినియోగించుకునే విషయమై తక్షణమే అటవిశాఖ పిసిసిఎఫ్‌కు లేఖ రాయాలని ఆయన సూచించారు. క్రీడా ప్రాంగణాలకు స్థలాలను ఇచ్చే విషయంలో భూమి కొలతల శాఖ డిఎ, డిఐఓలు తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. ముందుగా ప్రతి గ్రామపంచాయతీలో ఒక క్రీడా ప్రాంగణం ఉండేలా స్థలాలను ఇవ్వాలని, మొత్తం 441 టికెపిలకు స్థలాలను ఈనెల 11లోపు అప్పగించాలని ఆదేశించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ మండలానికి 2 బృహత్ పల్లె ప్రకృతి వనాలకు కనీసం 10 ఎకరాలకు తగ్గకుండా స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ఇదివరకే 75 స్థలాలను బృహత్ పల్లె ప్రకృతివనాల కోసం స్థలాలు అప్పగించడం జరిగిందని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, రాబోయే హరితహారం నాటికి ప్రతి మండలానికి 2 బృహత్ పల్లె ప్రకృతి వనాల లక్ష్యంగా చేయాలని ఆయన అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం తుది ఓటరు జాబితాను ప్రచురించాలని ఆయన ఆదేశించారు. ఈనెల 9న కంటి వెలుగు కార్యక్రమంపై రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో సమీక్ష నిర్వహిస్తున్నందున తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, తహసిల్దార్‌లు, డిప్యూటి తహసిల్దార్లు,ఆర్‌ఐలు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

**నూతన కలెక్టర్ కార్యాలయంలో**

## బయోమెట్రిక్ విధానం అమలు

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 06 ప్రభాతవార్త :** పాలనను ప్రజల చెంతకు తీసుకువెళ్లడంతో పాటు, అన్ని జిల్లా కార్యాలయాల సేవలు ఒకేచోట అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత నెల నాలుగో తేదీన రాష్ట్రముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మహబూబ్ నగర్ జిల్లాలో నూతన సమీకృత జిల్లా అధికారులు, కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించగా నెల రోజుల్లోనే అన్ని జిల్లా కార్యాలయాలను నూతన కలెక్టర్ కార్యాలయానికి మార్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులలో పారదర్శకతను, బాధ్యతను, జవాబుదారీ తనాన్ని పెంపొందించడంలో భాగంగా ఈనెల 3న నూతన కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ విధానాన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించగా బుధవారం ఉద్యోగులందరు బయోమెట్రిక్ ద్వారా నూతన కలెక్టరేట్‌లో హాజరును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకేసారి ఉద్యోగులందరు బయోమెట్రిక్ హాజరు ఇచ్చేందుకు ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతేకాక ఉద్యోగుల కోసం త్వరలోనే రెండు ఆర్టీసి బస్సులను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. బయోమెట్రిక్ విధానం, ఒక చోటుకి నెల రోజులలోపే అన్ని జిల్లా కార్యాలయాలు నూతన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోకి రావడం పట్ల జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బయోమెట్రిక్ వేస్తున్న కలెక్టరేట్ ఉద్యోగులు

**భూ సమస్యలు లేని**

## గ్రామాలుగా తీర్చిదిద్దాలి:కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 06 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలలో ఉన్న భూ సమస్యలు వెంటనే పరిష్కరించి భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసిల్దార్, డిటి, ఆర్‌ఐలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ సమస్యలతో తమ దగ్గరకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అలాగే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 13 మండలాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారుల నుండి స్వీకరించిన వాటిని రెవెన్యూ అధికారులు (ఆర్‌ఐ)లు ప్రత్యక్షంగా పరిశీలించి ధరణిలో పోర్టల్‌లో పెట్టుకున్న మ్యుటేషన్, సక్సెషన్, విరాసత్‌లకు పెట్టుకున్న వాటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఒక్కో మండలంలో పెండింగ్ ఉన్నవాటిని తమ తమ మండలాలలో తహసిల్దార్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. పిఎస్‌సిఎస్ గోదాంలకై స్థలాన్ని పరిశీలించి వారికి అందజేయాలన్నారు. ఒక్కసారి రిజెక్ట్ అయిందంటే ఎందువల్ల రిజెక్ట్ చేయడం జరిగిందని ఫిర్యాదుదారుకు వివరించాలని మరల సరైన విధంగా అర్జీ పెట్టుకునేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్‌లతో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేశారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారెడ్డి, ఆర్డీఓ రామచందర్, పిఎస్ ప్రసాద్, ఎఓ నర్సింగ్‌రావు, బాలచందర్, తహసిల్దార్‌లు, డిటిలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# సర్వజనుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం కంటి వెలుగు కార్యక్రమం

**రెండో విడత కంటి వెలుగుపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం



కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్లు, అధికారులు

**ధరూర్, జనవరి 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడి టీచర్లు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు రాని ఆలోచన నేడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దూరదృష్టి ఆలోచనతో కంటి వెలుగు అనే కార్యక్రమానికి ఆగస్టు 15,2018 సంవత్సరం నాడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అన్నివర్గాల ప్రజలకు నేరుగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా అందజేస్తున్న నాయకుడు సీఎం కెసిఆర్ అని గర్వంగా చెప్పారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. సీఎం కెసిఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో దాదాపు ఒకకోటి 50 లక్షల మంది ఈ పరీక్షలను నిర్వహించడం జరిగింది. వీరిలో 50 లక్షల మందికి కంటి అద్దాలను అందజేయడం జరిగింది. అదేవిధంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరగిందన్నారు. కంటి వెలుగుకు సంబంధించిన డాక్టర్ల బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అవసరం ఉన్న అందరికి కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరీక్షలతో పాటు ఉచితంగా మందులు, ఇందులో రీడింగ్ గ్లాసెస్, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 100 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళికను ప్రభుత్వ ఏగ్రామాల్లో ఏ రోజుల్లో నిర్వహించాలని పూర్తి ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. దీనికనుకూలంగా తమ తమ గ్రామాలలో రెండు రోజులు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామంలో 100 శాతం ప్రజలకు ఈ అవకాశం కలిగించే విధంగా కృషి చేయాలని సూచించారు. కంటి వెలుగు కేంద్రాల దగ్గర ప్రజలను తీసుకుని వెళ్లి వారికి సమస్యలను పరిష్కరించే విధంగాదగ్గరుండి రెండు,మూడు రోజులు గ్రామంలోని ప్రతి ఒక్కరు ప్రజాప్రతినిధులు ప్రజలకు ఈ కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములు చేసే విధంగా చేయాలని సూచించారు. కంటి వెలుగు పరీక్షా కేంద్రాల దగ్గర ప్రజలకు, వైద్యులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. వాటికనుకూలంగా దాని ప్రణాళికలోపే గద్వాల నియోజకవర్గంలో రాష్ట్రంలో అన్నినియోజకవర్గాల కన్నా ముందుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పూర్తి చేసుకుని మొదటిస్థానంలో నిలవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మమ్మ, ఎంపిటిసి శివలీల, దౌలన్న, కో ఆప్షన్ మెంబర్, స్పెషల్ అధికారి, తహసిల్దార్, ఎంపిడిఓ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, వైద్యాధికారులు, అంగన్‌వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగానికి ప్రభుత్వం అధికప్రాధాన్యత..

**-కౌకుంట్లలో బేరి నాగేందర్ స్మారకార్థం ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభం**



దేవరకద్ర మండలం కౌకుంట్లలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఆల



దేవరకద్ర మండలం కౌకుంట్లలో బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,జనవరి 06 ప్రభాతవార్త:** క్రీడారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం కౌకుంట్లలో శుక్రవారం కీర్తిశేషులు ఉపాధ్యాయుడు బేరి నాగేందర్ స్మారకార్థం ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బేరి నాగేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేగాకుంగా క్రీడాకారులను తగు విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కట్టుబడి ఉందన్నారు. కీర్తిశేషులు ఉపాధ్యాయుడు బేరి నాగేందర్‌ను మనందరం కోల్పోవడ ం చాలా దుదదృష్టకరమన్నారు. ఆయన ఆశయాలను అదేవిదంగా నడిపించాలని ఎమ్మెల్యే యువతకు పిలుపునిచ్చారు. ఆయన స్మారకార్థం క్రికెట్‌టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమన్నారు. వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. శాంతియుత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలన్నారు. క్రీడలకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత,చిన్నచింతకుంట యంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి,యంపీటీసీ కిష్టన్న,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,నాయకులు నరేందర్‌రెడ్డి,శివరాజ్,రామకృష్ణ,కిషన్‌రావు,తుమ్మల శేఖర్‌రెడ్డి,బాబుజాని,కొండ భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డి,నాగయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకొన్న ఎమ్మెల్యే ఆల బ్యాటింగ్..**

దేవరకద్ర మండలం కౌకుంట్లలో శుక్రవారం ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన బ్యాటింగ్ చూపరులను ఎంతగానో ఆకట్టుకొంది. ఆయన సరదాగా కాసేపు క్రికెట్ ఆడి అందరి దృష్టిని ఆకట్టుకొన్నారు. ఎమ్మెల్యే బ్యాటింగ్‌ను చూడటానికి చాలామంది ఆసక్తికనబర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలతో క్రీడాకారులు ప్రతి ఒక్కరు పరిచయం చేసుకొన్నారు. క్రికెట్‌టోర్నమెంట్ నిర్వాహకులను ఎమ్మెల్యే ఆల అభినందిచారు.

## కలెక్టర్‌ను సన్మానించిన టీయూడబ్ల్యూజే నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 06, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి శాలువాలతో సన్మానించారు. అనంతరం యూనియన్ నాయకులు కొండకింది మాధవరెడ్డి, కల్వకుర్తి కృష్ణయ్యలు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి రెండు పడక గదుల నిర్మాణాలను పూర్తి చేసి వెంటనే పంపిణీ చేయాలని కోరారు. జర్నలిస్టులకు పంపిణీ చేసిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్‌ను సన్మానించిన వారిలో జర్నలిస్టులు సహదేవుడు, శేఖర్, శ్రీను, దశరథం, శేఖర్, పూరి నరేష్, సహదేవుడుగౌడ్, నాగరాజు, వెంకటస్వామి, చెన్నకేశవులు, కరుణాకర్, వెంకటేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మిస్తున్న సెగ్రిగేషన్ షెడ్ పనుల పరిశీలన

**కల్వకుర్తి, జనవరి06, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులను కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెగ్రిగేషన్ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పొడి, తడి చెత్తలను వేరు చేసేందుకు సెగ్రిగేషన్ షెడ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోజిరెడ్డి, జిల్లెల్ల గ్రామ సర్పంచ్ జంగయ్య, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్ శివకృష్ణ, సురేందర్‌రెడ్డి కాంట్రాక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.




## బాధిత కుటుంబానికి అండ... మిత్ర ఫౌండేషన్

**కల్వకుర్తి, జనవరి 06, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్‌లోని జేపీనగర్ భగత్‌సింగ్ తండాకు చెందిన రవినాయక్ ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కు అయిన రవినాయక్ ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడని, రవి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో కుటుంబ పోషణ భారంగా మారిందనే విషయాన్ని తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం బాధిత రవినాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## అభాగ్యులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 06, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న అభాగ్యులకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఆర్థిక పరిస్థితులు బాగలేక మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేక పోయిన వారికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.ఓ.సీ చెక్కులు అందిస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. పెద్దాపూర్ గ్రామానికి చెందిన సల్మా సుల్తానాకు మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీ, ఎండబెట్ల గ్రామానికి చెందిన సానియాకు మంజూరైన రూ.1లక్ష ఎల్ఓసీని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితులకు అందించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు ఉన్నారు.



## గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడానికి కృషి:ఎంపిడిఓ

**వెల్దండ, జనవరి 06, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు. ప్రతి శుక్రవారం ప్రతి గ్రామ పంచాయతీల్లో వాటర్ రింగ్ డేను నిర్వహిస్తున్నామని, ప్రతి మొక్కను బ్రతికించి లక్ష్యాలకు చేరుకుంటున్నామని, ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను పెంచుతున్నామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ నర్సరీల్లో 11 వేల మొక్కలను పెంచడానికి అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. వచ్చే జూన్ నెలలో హరితహారానికి సిద్ధం చేస్తున్నామని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. శుక్రవారం వాటర్ రింగ్ డే సందర్భంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై కొట్ర చౌరస్తా సమీపంలో మొక్కలకు ఎంపీడీఓ మోహన్‌లాల్ నీరందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలస్వామి, ఉపాధి హామీ సిబ్బంది సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**వెల్దండ, జనవరి 06, ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ సహకారంతో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు మాట్లాడుతూ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు రూ.1000ల ఎంట్రీ ఫీజు, మొదటి రూ.15016, ద్వితీయ బహుమతి రూ.10,106లు ఉన్నాయన్నారు. మండల పరిధిలోని కుందరం తండాలోని లాలుతండా గ్రామ సమీపంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, పాల్గొనే జట్ల పేర్లను డ్రాలో తీస్తామన్నారు. ఈశ్వర్ 9951249375, వెంకటేష్ 9133105965 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

**జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి**

**కోయిల్‌కొండ, జనవరి 6 ప్రభాతవార్త :** మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం అని మండల జడ్పీటిసి సభ్యుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గ్రామ సర్పంచ్ బి. కృష్ణతో కలిసి ఆయన మొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలు విరివిగా పెంచుకోవడం వలన మంచి వాతావరణం లభిస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రేమ్‌రాజ్, వైస్ ఎంపిపి బి. కృష్ణ, మోదీపూర్ సర్పంచ్ బి. రవి, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత భీంరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి సభ్యుడు మల్లయ్య యాదవ్, వార్డు మెంబర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## నందిన్నె గ్రామంలో గోకరమయ్య ఉర్సులో పాల్గొన్న గొంగళ్ల రంజిత్‌కుమార్

**కెటిదొడ్డి, జనవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో ఉర్సు సందర్భంగా గోకరమయ్య తాతను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తిమ్మప్ప, ప్రకాష్, మల్లేష్, వన్నప్ప, ఈరప్ప, బొడ్రాయి వెంకన్న, సురేష్, ఎల్లప్పలతో పాటు కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మల్దకల్ అధ్యక్షుడు విష్ణు, అమరేష్, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, రాము, యేసు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.



# ఇది ఆరంభం మాత్రమే..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి6, ప్రభాతవార్త:** ఇది కేవలం ఆరంభం మాత్రమే అని, బీఆర్ఎస్, బీజేపీ నుంచి వేలాదిగా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అందరూ తనకు ఫోన్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ 32వ వార్డు నుంచి టౌన్ మైనార్టీ అధ్యక్షుడు ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో అషు బాయ్ నాయకత్వంలో వివిధ పార్టీల నుంచి 300మందికిపైగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఇచ్చింది. సోనియా గాంధీ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అధికార పార్టీ నేతలు ఎలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మహబూబ్‌నగర్‌లో అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయని, అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అదుపులో లేకుండా పోతున్నాయన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ఆ విషయాన్ని ఇప్పుడు ఎక్కడా ప్రస్తావించడం లేదని ఆరోపించారు. గతంలో మైనార్టీలకు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 4శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్, బీజేపీలు మతాలు, కులాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతే సంక్షోభానికి గురిచేస్తూ ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతారాఘవేదర్‌రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వేలాదిగా చేరేందుకు ఆసక్తి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్‌లో 300మంది చేరిక**




పార్టీ జిల్లా అధ్యక్షుడు సమక్షంలో పార్టీలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

## అందరి సహకారంతో కంటి వెలుగును విజయవంతం చేయాలి

### కంటి వెలుగుపై అధికారులతో సమీక్షా సమావేశం

**ఇటిక్యాల, జనవరి6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలు, వాటి ఆమ్లెట్ గ్రామాలలో జనవరి 18 నుండి జరిగే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు ముందుకు రావాలని ఎంపిడిఓ రాఘవ, డా. సందీప్ నాయక్‌లు సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశపు హాలులో వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాఘవ, డా. సందీప్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందత్వం లేని రాష్ట్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని గ్రామాలలో తేదీల వారిగా టీంలు ఆ గ్రామాలకు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందరికి అందుబాటులో సౌకర్యం ఉండే విధంగా రైతు వేదికలు, పంచాయతీ భవనాలలో వైద్యశిబిరం ఏర్పాటు చేసేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలన్నారు. అదేవిధంగా వైద్య సిబ్బందికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ భాస్కర్ యాదవ్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల, కొప్పుల జయలక్ష్మి, జోగుల రవి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు కార్యక్రమంపై అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాఘవ

## రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయం..

### బిజెపి జిల్లా ఇంఛార్జి పాలక్ కాంతారావు

**కోయిల్‌కొండ, జనవరి 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి విశ్రాంతినిస్తూ బిజెపి పార్టీని ప్రజలు అధికారంలోకి తేవడం ఖాయమని జిల్లా బిజెపి ఇంఛార్జి పాలక్ కాంతారావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర ప్రజలంతా బిజెపి పార్టీకి అండగా నిలవనున్నారని ఆయన ఈసందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నేడు నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, హోంశాఖ మంత్రి అమిత్‌షాలు రానున్నారని సమావేశాన్ని విజయవంతం చేసేందుకు కోయిల్‌కొండ మండలంలోని బిజెపి పార్టీ భారీ స్థాయిలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి బూతునుంచి 22 మంది రావాలన్నారు. అవినీతి లేని పాలనను బిజెపి పార్టీ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నారాయణపేట బిజెపి ఇంఛార్జి ప్రభారి జంగయ్యయాదవ్, పేట బిజెపి జిల్లా అధ్యక్షులు పడాకుల శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ నరసింహులు, కో కన్వీనర్ అంకిళ్ల చెన్నారెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు రతంగ్‌పాండురెడ్డి, పార్లమెంట్ విస్తారక్ నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, మండల బిజెపి పార్టీ సీనియర్ నేత ఎన్.రాములుగౌడ్, పార్టీ నాయకులు పారుపల్లి అంజి, శ్రీకాంత్, వీరేష్, నాగరాజు, గడ్డం రాములు, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నేత కాంతరావు

## స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు అందించాలి...

### - సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 06, ప్రభాతవార్త:** స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని పెన్షన్ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా చేపడుతున్న స్కీం వర్కర్ల ఒక్క రోజు సమ్మెలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్న కాలంలో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వర్ధన్ పర్వతాలు, రామయ్య, అశోక్, రాజ్‌కుమార్, సుమలత, సుమతి, రజియా, సుచిత్ర, యాదమ్మ, జయమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, సుభద్ర, అలివేల, చంద్రకళ, అక్బర్ బీ, రామస్వామి, బాబు తదితరులు ఉన్నారు.




ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, స్కీం వర్కర్లు

## జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే..

### - ఈ నెల 8న నిర్వహించే టీయూడబ్ల్యూజే ద్వితీయ మహాసభకు జర్నలిస్టులు తరలి రావాలి

### - టీయూడబ్ల్యూజే రాష్ట్రసహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్


**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 06, ప్రభాతవార్త:** తెలంగాణలో జర్నలిస్టులకు అండగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నిలిచిందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ అన్నారు. ఈ నెల 8న హైదరాబాద్‌లోని పటాన్ చెరువు జీవిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాఖాన్ మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే ప్రస్థానం మొదలైన నాటి నుంచి జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వచ్చిందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్, టీయూడబ్ల్యూజే వ్యవస్థాపకులు అల్లం నారాయణ సారథ్యంలో యూనియన్ అంచెలంచెలుగా ఎదుగుతూ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణలో టీయూడబ్ల్యూజేగా అవతరించి 5వేలు పైచిలుకు సభ్యత్వాలతో రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా నిలిచిందన్నారు. దీంతో పాటు ఇండియన్ జర్నలిస్టు యూనియన్ 10వ ప్లీనరీని హైదరాబాద్‌లో నిర్వహించుకోవడం మన అదృష్టమన్నారు. పటాన్‌చెరువులో నిర్వహించే ద్వితీయ మహాసభలకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు దినకర్‌రావు, జిల్లా నాయకులు చంద్రశేఖర్‌రావు, తిప్పర్తి విజయ్, అహ్మదుల్లా ఖాన్, రాజేష్‌గౌడ్, ఖానాపురం ప్రదీప్, శ్రీనివాస్‌గౌడ , వెంకటేష్, రమేష్, పాలాది యాదయ్య, కపిలవాయి రాజు తదితరులు ఉన్నారు.



టీయూడబ్ల్యూజే ద్వితీయ మహాసభ గోడ పత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

## ఈ.వి.ఎం.గోదామ్‌ల పరిశీలన...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 06, ప్రభాతవార్త:** జిల్లాలోని ఈ.వి.ఎం గోదామ్‌లో ఈ.వి.ఎంలు సురక్షితంగా ఉన్నాయని, వాటికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ఈ.వి.ఎం గోదాముల త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కొల్లాపూర్ చౌరస్తాలోని ఈ.వి.ఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తెరిచి ఈ.వి.ఎంలను పరిశీలించారు. అంతకు ముందు ఉన్న తాళం సీల్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లోపల ఈ.వి.ఎంలు సురక్షితంగా ఉన్నాయని, ఏ రకమైన నష్టం జరగలేదని తెలియజేశారు. అనంతరం తిరిగి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలోనే తిరిగితాళం వేసి సీల్ వేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కె.ముకేష్, వైఎస్ఆర్ పార్టీ మొహమ్మద్ హుస్సేన్, యం.లక్ష్మయ్య, కాంగ్రెస్ అహ్మెద్, సత్యం తదితరులు ఉన్నారు.



ఈ.వి.ఎం.గోదామ్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్‌కు ఘన సన్మానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి06, ప్రభాతవార్త:** స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీవైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వల్లంకి తాళం పుస్తకాన్ని గోరటి వెంకన్న బాలాజీసింగ్‌కు అందించి బహుకరించారు.



ఆంజనేయగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి6, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు రావడంపై రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది కమిషనర్‌ను సన్మానించారు. ఈమేరకు జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్‌ను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) జడ్చర్ల పట్టణానికి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు రావడంపై అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శశిధర్, బిల్ కలెక్టర్లు, వార్డుల ఇన్‌చార్జిలు శ్రీశైలం, మల్లికార్జున్, మల్లేష్, రమేష్, శివ, జ్ఞానేశ్వర్, రిజ్వానా, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఈనెల 8,9.10 తేదీల్లో ఐజేయూ ప్లీనరీ

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి6, ప్రభాతవార్త:** ఈనెల 8,9,10 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్‌కు సంబంధించిన ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే హెచ్143 యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ప్లీనరీకి సంబంధించిన వాల్‌పోస్టర్లను యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్ల నారాయణ అనుసరిస్తున్న జర్నలిస్టుల అనూకూల విధానాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జర్నలిస్టుల యూనియన్‌లను ఆకర్షిస్తుండడం వల్లే అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఐజేయూ ఆవిష్కృతమైనట్లు తెలిపారు. ప్లీనరీకి జర్నలిస్టులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ జయప్రకాష్

**వెల్దండ, జనవరి 06, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన జర్నలిస్టు మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్న య్యలు ఆసుపత్రి లో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న ఇరువురిని శుక్రవారం మాజీ ఎంపీపీ జయప్రకాష్ వారి వారి నివాసాల వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.



## రెండో దఫా కంటివెలుగుపై అవగాహన

**కెటిదొడ్డి, జనవరి 6 ప్రభాతవార్త :** కెటిదొడ్డి మండల కేంద్రం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు రెండో దఫా కార్యక్రమాన్ని కెటిదొడ్డి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం రైతు వేదికలో శనివారం ఉదయం 11 గం.లకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహ్మద్ అజార్ మొహిద్దిన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఎంపిపి మనోహరమ్మ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండల జడ్పీటిసి, వైస్ ఎంపిపి మండలంలోని ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధశాఖల, మండలస్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు రెండో దఫా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై సర్వసభ్య సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

## విద్యార్థులకు మెడికల్ కిట్స్ పంపిణీ

**కల్వకుర్తి, జనవరి 06, ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కీ॥శే॥ కామేశ్వర సాయి ప్రసాద్ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులకు మెడికల్ కిట్లను ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి అడ్వకేట్ లక్ష్మణ శర్మ, జ్యోతి, హైస్కూల్ హెచ్‌ఎం సిద్ధార్థలు ముఖ్య అతిథులుగా హాజరై అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రూప్స్‌లలో ఫస్ట్ క్లాస్ మార్కులు సంపాదించిన విద్యార్థులకు సాయిప్రసాద్ పేరుతో బహుమతులు ప్రధానం చేస్తామని లక్ష్మణశర్మ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, మహిళా సంఘం సభ్యులు రాజేశ్వరి, రేష్మ, కొమ్ము తిరుపతి, అధ్యాపకులు సదానందంగౌడ్, రాముడు, నయీమ్, రమాకాంత్, పరుశరాం, మల్లిఖార్జున్, బాలరాజు, భీమేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, సంతోష్‌గౌడ్, బాలయ్య, గిరిబాబు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించండి



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్

**అమరచింత,జనవరి 6 ప్రభాతవార్త:** నారాయణపేట డిపోకు చెందిన రెండు ఆర్టీసీ బస్సులు షాద్‌నగర్ డిపోకు చెందిన ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు గత కొన్ని రోజులుగా నడవకపోవడంతో ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మరికల్ కు గద్వాల డిపోకు చెందిన ఒకే బస్సు నడుస్తుం డడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని వాపోయారు. ఈ యొక్క ఆర్టీసీ బస్సులను వెంటనే పున రుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వనపర్తి జిల్లా కేంద్రం నుండి నేరుగా అమరచింతకు బస్సుకు నడపాలని కోరారు. ఈ సమస్య పై మున్సిపల్ చైర్మెన్ అవసరమైతే వెంటనే అకిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి నారాయణపేట, షాద్ నగర్, వనపర్తి డిపోల మేనేజర్లను కలిసి సమస్యను పరిష్కరించే విధంగా అందరు చొరవ చూపాలని కోరారు. అమరచింత మండల కేంద్రంగా, మున్సిపల్ పట్టణంగా ఏర్పడినప్పటికీ ఆర్టీసీ బస్సులు నడప్డంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ బస్సులు పునరుద్దరించకపోతే పట్ట ణంలో వ్యాపారాలు దెబ్బ తినడంతో పాటు ప్రభత్వ కార్యాలయాలకు ప్రజలు వివిధ పనుల నిమిత్తం రావడం కూడా ఇబ్బందికరంగా మారుతుందని వాపోయారు. సమస్య తీవ్రత దృష్టే అన్ని రాజకీయ పార్టీ లు స్పందించి ఈ సమస్యలు పరిష్కరించే దిశగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

### -అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**దేవరకద్ర,జనవరి 6 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరి శంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్న య్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరి కాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్ రెడ్డికి ఘన సన్మానం



మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు

**వనపర్తి టౌన్,జనవరి 6 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు ముమ్మడి పరమేశ్వర ఆచారి మాట్లాడుతూ తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కాశ్య విగ్రహాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి రాజపేట శివారులో గల రాక్ గార్డెన్‌లో అతా త్వరలో ఏర్పా టు చేయడానికి నిర్ణయం తీసుకున్నందున సంఘం తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాంతాచారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని వనపర్తి జిల్లాలో ఉండే నిరుపేదలైన విశ్వ బ్రాహ్మ ణులందరికి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం ప్రకటించబోయే రూ.3లక్షలు , అదేవిధంగా 14 మండ లాల్లో కమ్యూనిటీ హాల్ ఇవ్వాలని అడగగా మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. కార్యక్రమంలో మనయాచారి నారాయణదాసు, భాస్కరాచారి,రాజశేఖర్, ఆచారి, జగత్పల్లి సురేష్ ఆచారి, వెంకటయ్య ఆచారి, నాగరాజు ఆచారి, మల్లేష్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# మర్రికుంటలో ప్లాట్లు కొన్న అమాయకులను రక్షించండి

- ప్లాట్లు అమ్మిన వారిని అదుపులోకి తీసుకొని వారి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి
- ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలి
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



మర్రికుంట చెరువులో ప్లాట్లు వేసిన దృశ్యం

**వనపర్తి టౌన్,జనవరి 6 ప్రభాతవార్త:** ప్రతి పేదవాడు, ప్రతి మధ్యతరగతి వాడు ఇల్లు కట్టుకోవడానికి ఎక్కడ తక్కువ రేటు ఉంటే అక్కడికి వెళ్లారు, వాటిని ఆసరా చేసుకోని కొందరు ప్రజాప్రతినిధులు చెరువుల్లో ప్లాట్లు వేసి మేము ఉన్నాము మీకు ఏమికాదు అని చెప్పి దొంగ పర్మిషన్‌లు ఇప్పించారని మర్రి కుంట చెరువులో బాదితులు ఇల్లు పాట్లు పోతుండడంతో వారు నష్టపోతున్న డబ్బుల ను రికవరీ చేసి బాదితులకు అప్పజె ప్పాలని అచలపక్ష ఐక్యవేదిక కోరుతుందని అకిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట ప్రకారం ఎవరైతే ప్లాట్లు వేసి అమ్మారో వారే నేరం చేసినట్లు కనుక బాదితులు నష్టపోకుండా ఎంతటి వారినైనా శిక్షించాలని అమాయకంగా మోసపోయిన బాదితులను రక్షించాలని వెంటనే సంబందిత అధికారులు జిల్లా కలెక్టర్, రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వాటి పై విచారణ చేసి వారికి నష్టపరిహారం చెల్లించిన తరువాతనే మినీ ట్యాంక్ బండ్ చేయాలని ఆయన కోరారు. అప్పటివరకు మర్రికుంట చెరువు నుండి 20 ఫీట్ల వరద కాల్వను రాజనగరం చెరువు వరకు నిర్మించాలని లేకుంటే పై నుండి వచ్చే నీరు ఇళ్ల మధ్యలో నుండి, ఇళ్లపై నుండి వెళ్తాయని వాటి నుండి చాలా కాలంగా ప్రజలు నరకం అనుభవిస్తున్నారని పలు కాలనీలకు ఈ బెడద నుండి తప్పించాలని తెలిపారు. ఈ మధ్య పరిశీలించడానికి వచ్చిన మంత్రి పక్కనే ఉన్న కొందరు నాయకులు ఈ ప్లాట్లు వేశారని వారు అధజకారులను ఆధినాయకున్ని తప్పుదాకి పట్టించి బాదితులను మోసం చేస్తే వనపర్తి ప్రజలందరు బాదితుల వెంటనే ఉంటారని గంటపదంగా చెప్తున్నామని అన్నారు. సమావేశంలో అకిలపక్ష ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,జానంపేటరాములు,పొట్టినేని గోపాలకృష్ణ,నందిమల్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

## అవయవ దానం చేసి అమరుడైన శాంతయ్య



అవయవ దానం చేసిన మరణించిన శాంతయ్య(ఫైల్)

**వనపర్తి రూరల్,జనవరి 6 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామ నివాసి పానుగంటి శాంతయ్య జీవనోపాధి కోసం హైదరాబాదు వెళ్లి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈనెల 3వ తేదీ ఉదయం ముఖం కడకుంటుడగా ఆకస్మాతుగా కింద పడిపోవడంతో మలక్‌పేట లోని యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో 32గంటల పాటు చికిత్స అందించిన ఫలితం దక్కలేదు. బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు నిర్దారించారు. విషయం తెలుసుకున్న జీవనార్దన్ బృందం యశోద ఆసుపత్రి కుమారులు సత్యశీల రాజు, సోమశీల రాజు, భానుప్రకాష్ అంగీకరించడంతో అతని రెండు కిడ్నీలు, కాలేయం సేకరించి ప్రాణాపాయ స్థితాలో ఉన్న రోగులకు అమర్చినట్లు జీవన్దాన్ ఇన్చార్జీ వైద్యురాలు స్వర్ణలత తెలిపారు. వనపర్తి జిల్లాలోని మొట్టమొదటి సారిగా చిమనగుంటపల్లి గ్రామం నుంచి అంతటి పేదరికంలోనూ అవయవ దానం చేసి తాను మరణించి ముగ్గురి ప్రాణాలను కాపాడి అందరికి ఆదర్శంగా నిలిచారని వివిద పార్టీల నాయకులు, ప్రముఖులు, పలు స్వచ్ఛంద సంస్థలు వారి త్యాగాన్ని కొనియ డారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మంత్రి నిరంజన్ రెడ్డి చిమనగుంటపల్లి గ్రామస్థులు కోరారు.

## బిఆర్ఎస్ మహిళా కమిటీ ఎన్నిక



కొత్తకుంటపల్లి గ్రామంలో మహిళ కమిటిని ఎన్నుకుంటున్న సర్పంచ్, డైరెక్టర్

**లింగాల, జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో టి(బి)ఆర్ఎస్ మహిళా కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మహిళా అధ్యక్షురాలు ఏదుల అరుణ,ఉపాధ్యక్షురాలు మారెడు ఈశ్వంమ్మ, ప్రధాన కార్యదర్శి తగిలి శారద, కోశాధికారి ముద్దంగుల చెన్నమ్మ, కార్యదర్శి తగిలి తిరుపతమ్మ, కార్యవర్గ సభ్యులు సరస్వతమ్మ, పద్మమ్మ, గంగమ్మ తదితరులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతాలు మాట్లాడుతూ మహిళలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కురుమయ్య, టిఆర్ఎస్ నాయకులు రాజు, సుల్తాన్ పాషా మహిళలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (పాన్‌గల్),జనవరి6 ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో పర్యటించి గ్రామానికి చెందిన లబ్ధిదారులు స్వప్నకు రూ.18వేలు, విజయ్ రూ.16వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే బాదితులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీ, సర్పంచ్ అనిత, ఎంపీటీసీ శ్యామల, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, నాయకులు హనుమంతు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డబ్బా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో బోరుబావి ప్రారంభం



**దేవరకద్ర,జనవరి 6 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైతువేదికవద్ద శుక్రవారం ప్రజలు,రైతుల సౌకర్యార్థం బోరుబావిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ విజయలక్ష్మీ,యంపీడీఓ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సీత్యా నాయక్, వ్యవసాయశాఖ ఏడి యష్వంత్‌రావు, వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్‌తో పాటు గ్రామపెద్దలు జెట్టినరసింహ్మారెడ్డి, బీసు శ్రీనివాస్‌రెడ్డి, రాము.కొండ భాస్కర్‌రెడ్డి, కుర్వశ్రీను, రామకృష్ణ, అయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాములకు సద్ది ఏర్పాటు



**దేవరకద్ర,జనవరి 6 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం శివస్వాములకు సద్ది (అన్నదానం) ఏర్పాటు చేశారు. స్థానిక శివాలయం వద్ద స్థానికుడు వ్యాపారి పాలమూరు అంజనేయులు తన తండ్రి పాలమూరు నరసింహ్మలు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన శివస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అలాగే శివాలయంలో వివిద పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అంజనేయులుతో పాటు శివస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

**కొత్తకోట,జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మానం కోసం శుక్రవారం ఎంపీపీ గుంతమౌనిక భూమి పూజ నిర్వహించారు. సుమారుగా రూ.5లక్షలతో నిర్మిస్తున్న భవనం త్వరలో పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, దేశంలో ఎక్కడలేని పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని దళితులు ఆర్థికంగా బలోపేతం కావాలని దళితబంధు తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, సర్పంచు గాధం రాణి, నాయకులు పరమేష్, కోటేశ్వర్ రెడ్డి, మిసేక్, బాబు, మన్యంకొండ, పరుశురాముడు, సురేష్ యాదవ్, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్



వినతి పత్రం అందజేస్తున్న స్కీం వర్కర్లు

**రాజాపూర్, జనవరి 6 ప్రభాతవార్త :** కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. ఈ కాలంలో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దీనిని నిరసిస్తూ రాజాపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికులు ఈ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది 40 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అత్యంత పేదలకు సేవలందించడంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్య పరిష్కారం చేయకుండా స్కీం వర్కర్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.ఒకవైపు ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయకుండా వీరిచే అధిక పనులను చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారు. ఇంకోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అమలు చేయడంలో కీలకంగా స్కీం వర్కర్లు పని చేస్తున్నారు. వీరికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కార్మికులుగా గుర్తించి చట్టాలను వర్తింపజేయాలని, ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించాలని కనీస పెన్షన్ పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఏప్రిల్ 5వ తేదీన ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో 25 లక్షల మందితో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని విస్తరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి,ఆశ, మధ్యాహ్న భోజనం ఐకెపి విఓఎలు గౌస్య, రవికుమారి, జ్యోతి, చంద్రకళ, అనిత పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించాలి

- బీజేపీ మక్తల్ నియోజకవర్గం ఇంచార్జీ జి.సుభాష్



బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**అమరచింత,జనవరి 6 ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలి బీజేపీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జీ జి.సుభాష్ కార్యకర్తలను కోరారు. శుక్రవారం అమరచింత మండలంలో క్రిష్ణంపల్లి, నందిమల్ల రోడ్, ఈర్లదిన్నె, చింతరెడ్డిపల్లి గ్రామాల బీజేపీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బీజేపీ పార్టీ బలపడడానికి బూత్ కమిటీ అధ్యక్షులు నాయాకులు కృషి చేయాలని తెలంగణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ బలపడిందని రాబోఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఈనెల 7న ఉదయం 11గంటలకు మక్తల్ జి.వెంకటేశ్వర్ ఫంక్షన్‌హాల్ లో బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి నడ్డా వర్చువల్ మీటింగ్ ఉంటుందని బీజేపీ కార్యకర్తలు భారీగా హాజరుకావలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేప ఈనాయకులు మేర్వరాజు, నరాల నారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు కుర్వ హరీష్, మల్లారెడ్డి,రాజు, భీమారెడ్డి, శ్రీనివాస్, వినోద్, ఆంజనేయులు, కృష్ణ. జానకి రాములు, రాజవర్దన్ రెడ్డి, సహదేవులు పాల్గొన్నారు.

## నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**గద్వాల టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :** తనతోపాటు గొర్రెల కాపరిగా ఉన్న వ్యక్తి భార్యను వేధించిన కేసులో జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన నిందితుడు మరలా నన్ను ఏమి చేయలేకపోయావని బాధిత మహిళ భర్తను అవమానపరచడంతో పాటు అతడు ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 5 వేల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ జి.ప్రభాకర్ అడిషనల్ సీనియర్ సివిల్ సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. రాజోలి మండల కేంద్రానికి చెందిన కుర్వ పరశురాముడు, కుర్వ సుధాకర్‌లు గొర్రెల కాపరులుగా జీవనం కొనసాగించే వారు. ఒకరోజు నిందితుడు పరశురాముడు సుధాకర్ భార్య ఇంట్లో ఒంటరిగా ఉండడం గమనించి బలత్కారం చేయబోగా ఆ విషయంలో ఫిబ్రవరి నెల 2017లో సుధాకర్ దంపతుల ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు పరషరాముడిని రిమాండ్‌కు పంపించడం జరిగింది. జైలునుండి వచ్చిన పరుషరాముడు మరల ప్రజల మధ్యలో సుధాకర్‌ను నీవు నన్ను ఏమి చేయలేపోయావు, నన్ను జైలుకు పంపించడం ద్వారా నీకుటుంబం పరువు బయటకు తెలిసిపోయిందని అవమానకరంగా మాట్లాడడంతో అవమానం భరించలేక మద్యానికి బానిసై ఏప్రిల్ 17వ తేదీన సుధాకర్ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. బాధితుడి అక్క సుమిత్రమ్మ ఫిర్యాదు మేరకు రాజోలి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 31/2017 యువ్/ఎస్ 306గా కేసు నమోదు చేసుకుని అప్పటి ఎస్సై జి.వి రమణ విచారణ చేసి కోర్టులో ఛార్జిషీట్ చేశారు. ఈ కేసుపై మెజిస్ట్రేట్ జి. ప్రభాకర్, అడిషనల్ సీనియర్ సివిల్ సెషన్స్ కోర్టు జడ్జి గద్వాల కేసు పూర్వాపరాలను విచారించి, వాదోపవాదాలు విన్న తర్వాత నిందితుడు కుర్వ పరుషరాముడు తండ్రి గిద్దయ్య, (30) అనే వ్యక్తికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను, రూ. 5 వేల జరిమానా విధించారు. ఈ కేసులో నిందితులకు శిక్షపడే విధంగా సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్ వెంకట్రాములును ఈ కేసులో ట్రయల్‌ను సమర్థవంతంగా నిర్వహించి శిక్ష పడటానికి కృషి చేసిన డీఎస్పీ ఎన్.సిహెచ్ రంగస్వామిని, శాంతినగర్ సిఐ శివశంకర్‌ను, రాజోలి ఎస్సై లెనిన్‌ను, కోర్టు లైసన్ అధికారులు ఎస్సై రషాద్‌ను, హెడ్ కానిస్టేబుల్ పరమేష్‌ను కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీనివాస్, రామాంజనేయులును జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ అభినందించారు.

## రిన్యూ పవర్ సోలార్ గ్రూప్స్ వారి చేయూత





**వనపర్తి టౌన్,జనవరి 6 ప్రభాతవార్త:** రిన్యూ పవర్ సోలార్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో మదర్సా, ఓల్డేజ్ హోమ్ పిల్లలకు వృద్దులకు దుప్పట్ల పంపిణీ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అన్వర్ ఉలామ్ మదర్సా, వృద్దాశ్రమానికి పవర్ సోలార్ గ్రూప్ చలికాలం కావడంతో విద్యార్థులకు, వృద్దులకు పి.ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో వారికి దుప్పట్లను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వృద్దులకు భవిష్యత్తులో రిన్యూ పవర్ సోలార్ గ్రూప్ నుండితమ సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వస్తామ ని ఏతోడు నీడ లేని వృద్దులకు దుప్పట్లు తమ గ్రూప్ నుండి అందించి నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఇండియా మొత్తంలో 2లక్షల దుప్పట్ల పంపిణీ చేసామని సోలార్ గ్రూప్ వారు పేర్కొన్నారు. సోలార్ సంస్థ వారికి అబ్దుల్ అజీజ్ ఖాన్‌ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.తిరుమల్, ఎండి గౌస్, ఎండి జహంగీర్, ఎండి మతిన్, హాజీజ్, అజ్జు పాల్గొన్నారు.

## గాయకుడు రామకృష్ణకు ఘన సన్మానం



**రాజాపూర్, జనవరి 6 ప్రభాతవార్త :** నేటి యువత తనకు నచ్చిన మార్గంలో స్వశక్తితో ముందుకు వెళ్లినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి పేర్కొన్నారు. సావిత్రిభాయి పూలే జయంతోత్స వాలను పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రాంతిజ్యోతి సావిత్రి భాయి పూలె జయంతి సందర్భంగా మాతృదేవోభవ పాటకు గాయకుడు మల్లెపాగ రామకృష్ణకు జ్యోతిరావుపూలే ప్రతిభా పురస్కారం 2021,22 సంవత్సరం అవార్డు ఇచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డిలు శుక్రవారం శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో రాణించినప్పుడే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు పేర్కొన్నారు. తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేందుకు ప్రతి ఒక్కరుకృషి చేయాలని ఈసందర్భంగా వారన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రాజ్, భీమగళ్ల నర్సింలు, బైండ్ల నర్సింహ, పల్లెరవి, మల్లేష్, పల్లె నాగరాజు, కుమ్మరి వెంకటేష్, టి. చెన్నయ్య, దాసరిగాళ్ల నరేష్, రవి, హెచ్. బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటకు చేరుకున్న సంఘర్షణ యాత్ర



యాత్రలో మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు వీరయ్య

**కొత్తకోట,జనవరి 6 ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమ బోర్డు సాధనకై సంఘర్షణ యాత్ర గురువారం రాత్రి కొత్తకోటకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య తో పాటు ఆ సంఘ నేతలు శుక్రవారం ఉదయం దళిత వాడలో పర్యటించారు. జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై 11వ తేదీన యాత్ర సంగారెడ్డిలో ముగింపు ఉంటుందని అన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డును మోటార్ వాహన చట్టాన్ని సవరించాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన ఓవర్ హెడ్ పెనాల్టీలను తగ్గించాలని అన్నారు. కార్మికుల ప్రమాద భీమా సౌకర్యం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మీ, నిక్సన్, మండ్లరాజు, ఊషన్న, వెంకటయ్య, రాము యాదవ్, నరసింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 6 ప్రభాతవార్త :** ఈనెల 9,10 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాలను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖమంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన తన చాంబర్‌లో రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. మొదటిసారి రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలను జిల్లాలో నిర్వహిస్తున్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉత్సవాలను నిర్వహించేందుకు వివిధ జిల్లాల నుండి ఎంపికైన కళాకారులు వస్తారని, ఇందుకుగాను వారికి అవసరమైన వసతితోపాటు, భోజనం, ఇతర సౌకర్యాలను చూడాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుండి వచ్చిన కళాకారులు, క్రీడాకారులు రెండు రోజులు ఉండేందుకు వసతి కల్పించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ ఉత్సవాలలో జానపద పాటలు, జానపద నృత్యం, కబడ్డీ ఎంపికలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. బందోబస్తుతో పాటు పిఈటిల నియామకం, స్టేజీ, ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ సీఈఓ మొగులప్ప, ఆర్అండ్‌బి ఈఈ స్వామి, పంచాయతీరాజ్ ఈఈ నరెందర్‌రెడ్డి, టిఎస్‌ఎంఐడిసి ఈఈ జైపాల్‌రెడ్డి, ఈడబ్ల్యు ఆయా డిసిఈఈ రామచందర్, ఆర్డీఓ దుర్గా ప్రమీల తదితర అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## శివస్వాములకు భిక్ష

**కొత్తకోట, జనవరి 6 ప్రభాతవార్త:** పట్టణంలోని భవాని శంకర దేవాలయంలో శుక్రవారవ నుండి శివ స్వాములకు భిక్షను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నేటి నుండి శివరాత్రి వరకు శివస్వాముల కోసం ఆలయ ప్రాంగణంలో భిక్ష కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది శివస్వాముల కోసం ఆలయంలో భిక్ష ను ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

**లింగాల, జనవరి 6 ప్రభాతవార్త:** ఎన్నికలు ఎప్పుడొచ్చినా బిజెపి శ్రేణులు సిద్దంగా ఉండాలని అచ్చంపేట బిజెపి పాలక్ అందె బాలయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండ లాధ్యక్షుని ఆధ్వర్యంలో బూత్ కమిటీలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట బిజెపి పాలక్ అందె బాలయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు, మండల కమిటి, వివిధ మోర్చాల కమిటీలను పూర్తిచేసి ఎన్నికలు ఏ సమయంలో వచ్చి నా సిద్దంగా ఉండాలని బిజెపి శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో అచ్చంపేట అసెంబ్లీ నియోజ కవర్గం బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా, అచ్చంపేట అసెంబ్లీ కన్వీనర్ రేణయ్య, కొండల్‌రెడ్డి, రమేష్‌రావు, గంగిశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శి దాసరి యాదయ్య, విష్ణుచారి, అశోక్, ప్రసాద్, మహేష్, రాజుగౌడ్, హరితేజ, నవీన్, బాలు, రవి, లింగ, వెంకట్, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**ఇటిక్యాల, జనవరి 6 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ఆధ్వ ర్యంలో నిర్వహించే క్రీడలపై ఆసక్తిగల వారు ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో తమ పేర్లు నమోదు చేసు కోవాలని ఎస్సై గోకారి తెలిపారు. ఈనెల 7,8,9 తేదీలలో వాలీబాల్, క్రికెట్ 200 మీటర్ల రన్నింగ్, 100 మీటర్ల రన్నింగ్, క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల క్రీడాకారులు ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో తమపేర్లు నమోదు చేసుకోవచ్చని ఎస్సై గోకారి తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ సైన్స్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పుర స్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. కళాశాలలో విద్యార్థినులు అధ్యాపకుల సమక్షంలో పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యా ర్థులను ఎంతగానో ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతాయని, విద్యార్థుల్లో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం ఏర్పడుతుందన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి మమత, రేణుక, ద్వితీయ బహుమతి జాస్మిన్, మేనక, నవనీత, కన్సలేషన్ బహుమతి మేఘమాల, సానియాలు గెలుచు కున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబీ, అధ్యాపకులు ఉమాదేవి, వనిత, అనిత, శైలజ తదితరులు ఉన్నారు.

## మైనార్టీ లోన్స్‌కు అర్హులైన యువతీ, యువకులు ధరఖాస్తు చేసుకోవాలి

**వెల్దండ, జనవరి 6, ప్రభాతవార్త:** మైనార్టీ లోన్స్‌కు అర్హులైన యువతీ, యువకులు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ మోహన్‌లాల్ పేర్కొన్నారు. మైనార్టీ లోన్స్‌కు ఈ నెల 9వ తేదీ వరకు ధరఖాస్తు గడువు ఉందని, 18 నుంచి 49 సం॥ల వయస్సు కలిగిన యువతీ, యువకులు ధర ఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఇన్‌కం సర్టిఫికెట్‌తో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని యువతీ, యువకులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**కెటిదొడ్డి, జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో గోకర్‌సాబ్ ఉర్సు సంద ర్భంగా చేతిరాళ్ల పోటీలు నిర్వహించడం జరిగింది. చేతి రాళ్ల పందంలో గెలుపొందిన వారికి బహు మతులు దాతలు అందజేశారు. మొదటి బహుమతి నాగర్‌దొడ్డి ప్రతాప్ మొదటి బహుమతి రూ. 8016లు సర్పంచ్ చిన్న భీమారాయుడు, రెండో బహుమతి కునిష నర్సింహులు రూ. 4016 ఎంపిటిసి, సప్లయర్ ఆంజనేయులు, మూడవ బహుమతి కుక్కనూర్ అంపయ్య రూ.2016లు ఉప సర్పంచ్ దుబ్బ నరసింహారెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బిజెపి, టిఆర్ఎస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హరితహారం మొక్కలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**అమరచింత, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మొక్కలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీపీఓ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వాటర్ డ్రై డే సంద ర్భంగా మండల పరిధిలోని మస్తీపూర్, ఈర్లదిన్నె, చంద్రా నాయక్ తాండా గ్రామ పంచాయితీలల్లో ఆయన పర్యటించారు. చంద్రానాయక్ తాండా గ్రామా పంచాయితీ లలో పర్యటించారు. చంద్రా తాండాలో నీటి ట్యాంక్ మరమ్మత్తులను చేసి పాఠశాల విద్యార్థులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నీటి వసతి ఏర్పాటు చేసిన సందర్భంగా గ్రామస్థులు హర్షం ప్రకటించారు. అలాగే మస్తీపూర్ గ్రామంలో రోడ్డు ఇరువైపులా హరితహారం మొక్కలకు నీరు పట్టారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. ఈర్లదిన్నె గ్రామంలో వైకుంఠదామం , నర్సరీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓనరసింహులు, ఆయా గ్రామల సర్పంచులు చుక్క లక్ష్మమ్మ, శిల్ప, నంగి సుజాత పాల్గొన్నారు.

## పుట్టపల్లిలో శివమాలదీక్ష ప్రారంభం

**దేవరకద్ర, జనవరి 6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలో శుక్రవారం శివమాలదీక్ష కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో పుట్టపల్లి, కౌకుంట్ల, గోపన్‌పల్లి, రాజోళి, ఇస్రంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 67 మంది శివమాలదీక్షను స్వీకరి ంచారు. ఈ సందర్భంగా శివాలయంలో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో పలు పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన శివస్వాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోండి

**వనపర్తి టౌన్, జనవరి 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శ్రీను అవినీతి అక్రమా లకు పాల్పడుతున్నారని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. గతంలో 2021 డిసెంబర్ లో కళాశాలకు సంబందించిన అన్ని విభాగాలలో అసైన్మెంట్ పేపర్లో ఇంటర్నల్ ఎగ్జామ్ పేపర్లు రికార్డు పుస్తకాలు ఎగ్జామ్ రికార్డులు న్యూస్ పేపర్లు మొత్తం విక్రయించారని విక్రయించగా వచ్చిన రూ.25 వేలె బ్యాంకు అకౌంట్లో జమ చేయలేదని పేర్కొన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతుందని ఆ సెంటర్ కోఆర్డినేటర్ గా పని చేసిన డా.ఎ.చందోజీరావు 2021 అక్టోబర్ లో జీడీసీ మహేశ్వరం హైదరాబద్ కు ఓడీ పై వెళ్లారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇన్చార్జ్ కోఆర్డినేరట్ గా వ్యవహరించిన శ్రీను నిబంధనలకు విరుద్దంగా చందోజీరావు సంతకాలు చేశారన్నారు. 2022 ఆగస్టులో గెస్ట్ ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ లో పీహెచ్‌డీ ఉన్న వ్యక్తికి పోస్టు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్దంగా తన భార్యకు కేటాయింపు చేశారని పేర్కొన్నారు. 2021 డిసెంబర్ 2022 జనవరి నెలలో పనిచేసిన గెస్ట్ ఫ్యాకల్టీలకు సగం జీతాలు మాత్రమే చెల్లించాలనిఆరో పించారు. 2022 ఆగస్టు17న అడ్మిషన్ కి వచ్చిన ఒక విద్యార్థిని దూషించి చేసుకున్నారని అన్నారు. అప్పట్లో వనపర్తి టౌన్ పోలీసు స్టేషన్ లో ఆ విద్యార్థి ఫిర్యాదు చేశారని అన్నారు. ఘటనకు సంబందించి ప్రిన్సిపల్ చాంబర్‌లోని సీసీటీవీ ఫుటేజీ ని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం అడిగిన ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. ప్రిన్సిపల్ ఎన్సీసీ ఆఫీసర్ గా ఉన్నందువల్ల తల అధికారాన్ని పలుకుబడిని ఉపయోగించి పోలీస్ స్టేషన్ లో లేకుండా చేసుకు న్నాడని అన్నారు. ఇన్ని ఆరోపణలు అధికార దుర్వినియోగానికి పాల్పడిన శ్రీను పై ప్రతి అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా నాయకులు ఎం.పరమేశ్వరచారి ఉన్నారు.

# అట్టహాసంగా యువజనోత్సవాలు

● యువత అన్ని రంగాల్లో రాణించాలి: జిల్లా యువజన క్రీడల అధికారి నటరాజ్ ● కళలకు ప్రాధాన్యమివ్వాలి: జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సీతారాం



జ్యోతి ప్రజ్వలన చేసి యువజనోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్‌లో యువజనోత్సవాలు శుక్రవారం అట్టహాసంగా ప్రారం భమయ్యాయి. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వ ర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్యాలు, జానపద గీతాలు, తది తర పోటీలు నిర్వహించారు. ఆధునిక యుగంలో అంతరించి పోతున్న ప్రాచీన కళలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాణం పోస్తున్నదని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నటరాజ్ అన్నారు. పట్టణంలోని సాయిగార్డెన్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వ ర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతరాం, జిల్లా యువజన, క్రీడల అధికారి ఏం.నటరాజ్‌లు ముఖ్య అతిథు లుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నటరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జానపద, గిరిజన సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు లభించింద న్నారు. మరుగున పడిన కళాకారులను బయటకు రప్పించి అవార్డుల తో సత్కరిస్తున్నామన్నారు. జిల్లాలోని యువ క్రీడాకారులకు చక్కని భవిష్యత్తు లక్ష్యంతో ప్రతి ఒక్కరు చదువు, ఆటలతో పాటు అంత రించి పోతున్న కళల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపుని చ్చారు. డీపీఆర్‌ఓ సీతరాం మాట్లాడుతూ చదువుతో పాటు సాంస్కృ తిక కళలు ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. అభిరుచి ఉన్న కళలతో రాణిస్తూ జీవితంలో స్థిరపడాలన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన టీంను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో పోలోజు సత్యం, మురళీధర్‌రావు, ఇద్రిస్, అమరేశ్వర్, కృష్ణ, విద్యార్థులు, యువతీ, యువకులు తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమం గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

● ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి(పాన్‌గల్), జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమాలతో పాటు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కేతెపల్లి, తెల్లరాళ్లపల్లి, చిక్కెపల్లి గ్రామాలలో ఆయన విస్తృ తంగా పర్యటించి పలు అభివృద్ధి కారయక్రమాలకు శ్రీకారం చుట్టారు. కేతెపల్లి గ్రామంలో 20లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ల పట్టాల విష యమై లబ్దిదారులతో ఆయన చర్చించారు. లబ్దిదారులకు కేటాయించిన భూమిని ఆయన పరిశీలించారు. త్వరితగతిన లబ్దిదారులకు ప్లాట్లను ఏర్పాటు పై అధికారులతో మాట్లాడి అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రాళ్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వద్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. అనంతరం చిక్కెపల్లి గ్రామంలో రూ.2.30కోట్లతో నిర్మించిన 33/11కెవి సబ్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. చిక్కెపల్లి గ్రామంలో దాదాపే కోటి రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. నూతనంగా నిర్మించిన పాఠశాల భవ నాల గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందరి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని స్థానిక ఎంపీపీ సర్పంచ్ ప్రోత్భలంతో చిక్కెపల్లి గ్రామ రూపు రేఖలు మారాయి అని అన్నారు. ఇకముందు కూడా నూతన గ్రామపంచాయితీ అంగన్వాడీ యాదవ, మత్స్యకారుల కమ్యూ నిటీ భవనాలను త్వరితగతిన మంజూరు చేయించి వాటి ప్రారంభోత్సవానికి గ్రామానికి వస్తానన్నారు. అలాగే ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న చిక్కెపల్లి, మైలారంరోడ్డుకు రూ.9 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ స్తులు వర్గ బేదాలు లేకుండా ఐకమత్యంతో మెలగాలని ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అమలు అయ్యే విధం గా చూడాలని స్థానిక సర్పంచులు నాయకులను ఆదేశించారు. అలాగే ఇల్లు లేని పేదవారికి సొంత స్థలాలు నిర్మించుకు నేందుకు రూ.3లక్షల50వేలు ప్రభుత్వం అందజేసే నూతన పథకం త్వరితగతిన అమలులోకి రానుందని అన్నారు. వెనక బడిన కొల్లాపూర్ ప్రాంతానికి సోమశిల సిద్దేశ్వర బ్రిడ్జ మంజూ రు కావడంతో ప్రాంతం మరింత అభివృద్ది చెందనుందని అన్నారు. సీఎం కేసీఆరన ఆశీర్వాదంతో కొల్లాపూర్ లో అగ్రిక ల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలి పారు. ఇకముందు కూడా గ్రామ అభివృద్ది కోసం అవసరమైన ఎలాంటిసహాయ సహకారాలుఎప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మునిరుద్దీన్, జడ్పీటీసీ లక్ష్మీ శేఖర్ నాయక్, సర్పంచ్ ముంత బాలస్వామి, మార్కెట్ వైస్ చైర్మెన్ సోమ నాథ్ నాయక్, మండల రైతు సయన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు, ఆయా గ్రామాలసర్పంచులుఅనిత, రేణ మ్మ, ఎంపీటీసీశ్యామల, విద్యుత్ శాఖ ఎస్ఈ నాగేంద్ర కుమార్, ఏఈ చందన్‌కుమార్‌రెడ్డితోబీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద గ్రావిటీ కెనాల్ పనులకు సంబందించి భూసేకరణ వెంటనే పూర్తి చేయాలి

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టర్ ఎస్.వెంకటరావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 6 ప్రభాతవార్త:** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద గ్రావిటీ కెనాల్ పను లకు సంబందించిన భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోత పథకం కింద ఆర్ అండ్ ఆర్ పనులు వేగవంతం చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద చేపట్టిన అన్ని పనులు పూర్తి అయిప్పటికీ గ్రావిటీ కెనాల్ కు సంబందించి తక్కువ మొత్తంలో మిగిలిపోయిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ ఎస్.వెంట్రారావుతొ కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కోయిల్‌సాగర్ ప్రాజెక్టు భూసేకరణ పాల మూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన పునరావాస కేంద్రాల పనులు తదితర పనులపై సమీక్షించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు గ్రావిటీ కెనాల్ పై జిల్లా కలెక్టర్ ఎస్.వెంట్రావు ముందుగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 3రోజుల్లో పెండింగ్ భూసేకరణ సమస్యను పరిష్కరించి పనులు మొదలు పెట్టాలని తెలిపారు. అదే విధంగా కోయిల్ సాగర్ ప్రధాన ఎడమ కాల్వ భూసేకరణ పనులు కూడా వేగవంతం చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన అవార్డుల వివరాలు, చెల్లిం పులు సమగ్రంగా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్,వెంకటరావు అధికారులను ఆదేశిం చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద పునరావాస కేంద్రాల పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. దేవరకద్ర నియోజక వర్గంలో వివిధ గ్రామాలలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులకు సంబందించి సమీక్షిస్తూ ముఖ్యంగా సిద్దాయపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాగే ఇతర హౌసింగ్ కాలనీలలో పెండింగ్ లో ఉన్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలో చేపట్టిన పీఆర్, ఆర్ అండ్ బీ పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. పనుల విషయంలో అన్ని శాఖలు సమన్వ యంతో ముందుకు వెళితే పనులు త్వరగా పూర్తవుతాయని అన్నారు. బూత్పూరు మున్సిపాలిటీలో చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మా ణంపై సయిక్ష సందర్భంగా 15రోజుల్లో పనులను ఒక కొలిక్కి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు మున్సిపల్ కమీషనర్ ను, హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, జిల్లా ప్రాజెక్టుల ఛీఫ్ ఇంజనీర్ రమణా రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస రావు, ట్రాన్స్కో ఎస్ఈ మూర్తి, మిషన్‌భగీరథ ఎస్ఈ వెంకటరమణ, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్ కుమార్, పంచాయితీరాజ్ ఆర్ అండ్ బీ హౌసింగ్, టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు సంబందిత మండల తహసిలాందర్‌లు తదితరులు హాజరయ్యారు.

## జోరుగా టీయూడబ్ల్యూజేహెచ్ 143 సభ్యత్వ నమోదు



టీయూడబ్ల్యూజేహెచ్ 143 సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 6 ప్రభాతవార్త:** మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ సారథ్యంలో నడుస్తున్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నూత న సభ్యత్వ నమోదు కార్యక్రమం వనపర్తి జిల్లాలో జోరుగా కొనసాగుతోంది. శుక్రవారం జిల్లాలో పలు మండలాలకు చెందిన జర్నలిస్టులు సభ్యత్వం స్వీక రించారు. మాజీ ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు విజయుడు, యూనియన్‌కి రాజీనామా చేసి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లో సభ్యత్వం స్వీకరించారు. అలాగే ఆత్మకూరు, శ్రీరంగాపూర్, కొత్తకోటకు చెందిన పలువురు జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు బక్షీ శ్రీధరరావు, మోడాల చంద్రశేఖర్ యూనియన్ నాయకులు మద్యెల ఆనంద్, అంబటి స్వామి, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగిరెడ్డి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక అల్లం నారాయణ సారథ్యంలో కొనసాగుతున్న టీయూడబ్ల్యూజేహెచ్ 143 యూని యన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తుండడం వల్ల అనేక మంది జర్నలిస్టులు సొంత రాష్ట్రంలో సొంత యూనియన్ లో చేరడానికి ముందు వస్తున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రమౌళి, శ్రీనివాస్ యాదవ్, రమేష్, భాను ప్రకాష్, భాష, ఈశ్వర్, రాజు, సుంకరీ రమేష్, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త:** తెల్కపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ కామేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం షీటీం మరియు నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత హోదా తెచ్చుకోవాలన్నారు. విద్యార్థినులను లేదా మహిళలను ఎవరైన వేధింపులకు గురి చేస్తే వెంటనే షీ టీం నెంబరు 7901099455 లేదా 100కు ఫోన్ చేసి సమాచారమిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. మరియు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి ఎస్ఐ మాట్లా డుతూ తెలిపిన వ్యక్తుల ద్వారానే మహిళలు ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థినులు స్కూల్ ప్రాంగణంలో గాని ఇంటి దగ్గర గాని ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు గానీ ఎవరైన వ్యక్తులు లైంగిక వేధింపులకు గురి చేస్తే వెంటనే మాకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాలస్వామి, స్కూల్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సురేఖ, ఏఎస్ఐ సుధీర్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల చేసిన మంత్రి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 6 ప్రభాతవార్త:** టీయూడబ్ల్యూజేహెచ్ 143 జర్నలిస్టు సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడ పత్రికలను శనివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, తెలంగాణ జర్నలిస్టు ఫోరం నేరుగా ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. రాష్ట్రాన్ని సాధించాక తెలం గాణ జర్నలిస్టుల యూనియన్‌గా ఆవిర్భవించడం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ స్థాపించి రూ.100కోట్ల నిధులను మంజూరు చేశారని, సదరు నిధులచే మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడానికి కేటా యించడం జరిగిందని జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేయడా నికి ఎంతో కృసి చేశారని రేపు హైదరాబాద్ లో జరగనున్న యూనియన్‌ద్వితీయ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని అలాగే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ 10 ప్లీనరీ సభలు విజయం కావాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు బక్షే శ్రీధర్ రావు, మోడాల చంద్రశేఖర్, చంద్రమౌళి, యూనియన్ నాయకులు పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి, జానీ మద్యెల ఆనంద్, అంబటి స్వామి, చెన్నయ్య, నక్క కృష్ణయ్య, నగేష్ యాదవ్, విజయ్, బాష, ఈశ్వర్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## నాగులదిన్నె బ్రిడ్జి రాకపోకలు ప్రారంభం



**అయిజ, జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పులికల్ గ్రామ సమీపంలో గత తుంగ భద్ర నదిపై నిర్మిస్తున్న నాగుల దిన్నె బ్రిడ్జి పనులు పూర్తయి శుక్రవారం తాత్కాలిక రాక పోకలు ప్రారంభం కావడంతో ఇటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 12 సంవత్సరాల క్రితం 2009 వరద లలో పాతబ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోవడంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన బ్రిడ్జికి పనులు ప్రారంభించిన ఆ పనులు ఆలస్యం కావడంతో ఇరు రాష్ట్ర ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతూ బోటు సాయంతో ప్రయా ణాలు కొనసాగించారు. ఇప్పటికైనా ఈ బ్రిడ్జి పనులు పూర్తయి రవాణా సౌకర్యం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఈ పనులు పూర్తయ్యేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన స్థానిక ఎమ్మెల్యే విఎం అబ్రహాంకు మండల పరిసర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ధరణిలో సమస్యల పరిష్కారానికి చర్యలు

**లింగాల, జనవరి 6 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ధరణిలో సమస్యల పరిష్కారానికి మండలంలోని అన్ని గ్రామ పంచా యతీల్లో దశల వారిగా దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ పాండునాయక్ అన్నారు. శుక్రవారం లింగాల గ్రామ పంచాయతీలో రెవెన్యూ అధికారులు పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు పరిశీలించారు. లింగాల మండల కేంద్రంలో మొత్తం 35 దరఖాస్తులు ఉన్నాయని, అర్హులైన వారిని గుర్తించి అమలు చేసేందుకు తగు చర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. రైతులపై ధరణిలో తక్కువ భూమి నమోదు కావడం, మిగులు భూమి, ఒకరిపై నుంచి మరొకరికి నమోదు కావడం లాంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీఓ పాండునాయక్ పేర్కొన్నారు. కార్యక్ర మంలో తహసిల్దార్ మునీరొద్దిన్, ఎమ్మార్ఐ సీతారాంనాయక్, అచ్చంపేట డిప్యూటి తహసిల్దార్ రాములు పాల్గొన్నారు.

## శ్రీనివాసులు పార్థీవదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపిన మున్సిపల్ చైర్మన్

**గద్వాల టౌన్, జనవరి 6 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ దౌలు బావ అయిన శ్రీనివాసులు అనారోగ్యం కారణంగా గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్‌కి తెలిసిన వెంటనే శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలుల ర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చైర్మన్ వెంట కౌన్సిలర్ టి. శ్రీను, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

